క్లుప్తంగా

వైభవంగా కనకదుర్గమ్మ విగ్రహ ప్రతిష్ట



విగ్రహాలకు పూజలు చేస్తున్న శాసనసభ్యుడు కిలారి వెంకట రోశయ్య తదితరులు

చేబ్రోలు: మండలంలోని కొత్తరెడ్డిపాలెం తండాలో గురువారం భక్తుల సహకారంతో నూతనంగా నిర్మించిన ఆలయంలో కనకదుర్గమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ వైభవంగా నిర్వహించారు. పొన్నూరు శాసనసభ్యుడు కిలారి వెంకట రోశయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

- మండల పరిధిలోని వేజండ్ల బాపిస్టు చర్చిలో జరిగిన జనవరి పండుగ వేడుకల్లో పొన్నూరు శాసనసభ్యుడు కిలారి వెంకట రోశయ్య పాల్గొన్నారు. చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. స్థానిక సంఘ పెద్దలు, నాయకులు హాజరయ్యారు.

స్కూల్ బ్యాగులు, బుక్స్ పంపిణీ



చిన్నారులతో ట్రస్టు నిర్వాహకులు

ప్రత్తిపాడు: పంచాయతీ పరిధిలోని రావిపాటి వారిపాలెం గ్రామానికి చెందిన ఆంథోని విజయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం మూగ, చెవిటి పిల్లలకు స్కూల్ బ్యాగులు, పుస్తకాలను పంపిణీ చేశారు. గుంటూరులోని ఆర్‌సీఎం యూపి స్కూలులో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకుల ఆధ్వర్యంలో జరిగిన పంపిణీకి ముఖ్య అతిథిగా ఫాదర్ మర్రి అనిల్ హాజరయ్యారు. వీటితో పాటు వారి విద్యా, వ్యక్తిగత అవసరాలకు కావలసిన మరికొన్ని వస్తువులను కూడా అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు వాసిమళ్ల ఆనంద్ కుమార్, ఆంథోని కనికరం, తులసి వరలక్ష్మి పాల్గొన్నారు.

జొన్నలగడ్డలో ఉచిత కర్రసాము, కత్తిసాము శిక్షణ



తరగతుల్లో పాల్గొన్న విద్యార్థులతో శివాజీవర్మ తదితరులు

గుంటూరు రూరల్: ప్రాచీన రక్షణ విద్యలతో పాటు మన సంస్కృతిలో కర్రసాము, కత్తిసాము భాగమని శిలంభం ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్) సెక్రటరీ శివాజీవర్మ తెలిపారు. మండలంలోని జొన్నలగడ్డలో గురువారం ఉప సర్పంచ్ వంగా నవీన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కర్రసాము, కత్తిసాము శిక్షణ తరగతుల్ని ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐఎస్ఎఫ్ సెక్రటరీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో గతంలో ప్రతి వీటిని నేర్చుకొనేవారని, నేటి పరిస్థితుల్లో మరలా ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని తెలిపారు. తరగతుల్ని ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకూ నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ ఈ రక్షణ విద్యల్ని అభ్యసించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో కోచ్ రిషివర్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగం సమున్నతం.. సర్వోన్నతం

గుంటూరు రూరల్: క్లస్టర్ పరిధిలోని ప్రత్తిపాడు, పొన్నూరు నియోజకవర్గాల పరిధిలో 74వ గణతంత్ర దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు జాతీయ జెండాను ఎగరవేసి భారత రాజ్యాంగం విశిష్టతను తెలియజేశారు.లాలుపురం గ్రామ సచివాలయం వద్ద జీడీసీసీ బ్యాంక్ చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు జెండా ఆవిష్కరణ చేశారు.

- చిన్నపలకలూరుమండల పరిషత్ పాఠశాల, గ్రామ సచివాలయాల్లో జెండాను ఆవిష్కరించారు. జెడ్పీటీసీ సభ్యుడు తుమ్మల సుబ్బారావు, సిబ్బంది పాల్గొన్నారు.
- పెద్దపలకలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగం ఆవిర్భావాన్ని, విశిష్టతను 40వ డివిజన్ పెదపలకలూరు కార్పొరేటర్ ఏరువ సాంబిరెడ్డి వివరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.
- అంకిరెడ్డిపాలెంలోని సచివాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తదితర ప్రదేశాల్లో జెండా ఆవిష్కరణలు చేశారు. కార్యక్రమాల్లో 26వ డివిజన్ కార్పొరేటర్ శ్యామల వెంకట రమణాదేవి, ఉపాధ్యాయులు, సచివాలయం ఉద్యోగులు, వలంటీర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.
- జొన్నలగడ్డ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గ్రామ సచివాలయంలో జెండా ఆవిష్కరణ చేశారు. గ్రామ సర్పంచ్ మబ్బు శిరీష తదితరులు పాల్గొన్నారు.
- చల్లావారిపాలెంలో సర్పంచ్ ఆరుదల సాంబశివరావు జెండా ఆవిష్కరణ చేశారు.

పెదనందిపాడులో..

గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీసు స్టేషన్‌లో జాతీయ జెండాను ఎస్ఐ అబ్దుల్ రెహమాన్, ఎంపీడీవో కార్యాలయంలో ఇంచార్జి ఎంపీడీవో కె. సాయిలీల జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ టి. హెప్సిబా, వైస్ఎం పీపీ షేక్ ఖాశింబీ, ప్రత్తిపాడు మార్కెట్ యార్డు డైరెక్టర్ షేక్ ఖాశీం పీరా, సర్పంచ్ దాసరి పద్మారావు, వైస్ సర్పంచ్ దివ్వి రాంబాబు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

- తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుభాని జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల ప్రజలకు, సిబ్బందికి 72వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.
- పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్సెస్ కళాశాలలో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్, విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు కాళహస్తి సత్యనారాయణ, కోశాధికారి లావు ఆదిశేషయ్య, ప్రిన్సిపాల్ వీరరాఘవయ్య, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కాకుమానులో..

స్థానిక రెవెన్యూ కార్యాలయంలో జాతీయ జెండాను తహసీల్దార్ జె.ప్రసాదరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

- మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో జెడ్పీటీసీ సభ్యురాలు ముజావర్ షేక్ గుల్జార్ బేగం, ఎంపీపీ రామినేని శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షుడు పెదపూడి కపిల్, ఎంపీటీసీ సభ్యుడు కానుగుల పరమేశ్వరరావు, ఎంపీడీఓ డి.శరత్ బాబు పాల్గొన్నారు.
- మండల విద్యావనరుల కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో ఎంఈఓ కె.ఎఫ్. కెనడీ ,ఉన్నత పాఠశాలలో హెచ్ఎం టి.జోష్ మేరి జాతీయ జెండాలను ఎగురవేసి గౌరవ వందనం చేశారు.



వేడుకల్లో పాల్గొన్న మాజీ కల్నల్ వేసంగి పున్నారావు, చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తదితరులు

విజ్ఞాన్ నిరులలో గణతంత్ర దినోత్సవం

గుంటూరు రూరల్: రాజ్యాంగ విశిష్టతను తెలుసుకుని ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని హైకోర్ట్ రిటైర్డ్ జడ్జి డాక్టర్ కె విజయ్‌కుమార్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. 74వ గణతంత్ర దినోత్సవాన్ని గురువారం పెదపలకలూరు రోడ్డులోని విజ్ఞాన్ నిరుల మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి. రాధిక, విజ్ఞాన్ గ్లోబల్‌జెన్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అనూరాధ పాల్గొన్నారు.

ఎన్జీరంగా వర్సిటీలో వేడుకలు

నగర శివారుల్లోని లాంఫాం నందున్న విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో రిపబ్లిక్ డే వేడుకల్ని నిర్వహించారు. విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టర్ ఎ. విష్ణువర్ధన్‌రెడ్డి జెండా వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జి. రామారావు, డీన్ అగ్రికల్చర్ డాక్టర్ ఏ. ప్రతాప్‌కుమార్‌రెడ్డి, పరిశోధనా సంచాలకురాలు డాక్టర్ ప్రశాంతి, వ్యవసాయ ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ మణి, విస్తరణ సంచాలకులు డాక్టర్ పి. రాంబాబు, విద్యార్థి కార్యకలాపాల డీన్ డాక్టర్ పి.సాంబశివరావు పాల్గొన్నారు.

లాంఫాం వ్యవసాయ పరిశోధన స్థానంలో...

నగర శివారుల్లోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం లాంఫాంలో వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. సంచాలకులు డాక్టర్ జి. సుబ్బారావు జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ ఎం. శ్రీకాంత్, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ కె. నాగేశ్వరరావు పాల్గొన్నారు.

చేబ్రోలులో..

విద్యార్థులు భారత దేశ సంస్కృతి, సంప్రదాయాల్ని కాపాడాలని, దేశ నాయకుల స్ఫూర్తితో దేశాభివృద్ధికి పాటుపడాలని చేబ్రోలు ఇంజినీరింగ్ కళాశాల ఉపాధ్యక్షుడు జి. మస్తాన్ చౌదరి తెలిపారు. కళాశాలతో పాటు మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలో వేడుకలు నిర్వహించారు. ఆయా చోట్ల జాతీయ పతాకాలను ఎగురవేశారు. స్థానిక పోలీసు స్టేషన్, తహసీల్దారు కార్యాలయం, కార్యాలయం వద్ద రిపబ్లిక్ డే వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ప్రెసిడెన్సీ హైస్కూల్ వద్ద డైరెక్టర్ వి. బస్‌బాబు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

- పొన్నూరులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు భవనం పద్మలీల, రాష్ట్ర ఇరిగేషన్ శాఖ డైరెక్టర్ దాసరి నారాయణరావు, జిల్లా వ్యవసాయశాఖ సలహా మండలి డైరెక్టర్ బొద్దులూరి రంగారావు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

పెదకాకానిలో..

మండలంలోని తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, పంచాయతీ, శివాలయం, ప్రభుత్వ కార్యాలయాలు, మండల పరిషత్ కార్యాలయం, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ తుల్లమిల్లి శ్రీనివాసరావు, ఎంపీడీవో బి.బి.మల్లేశ్వరరావు, తహసీల్దార్ పి. రత్నం, డెప్యూటీ తహసీల్దార్ దినేష్ కుమార్, యూపీఆర్‌డీ రామాంజనేయులు, సీఐ బండారు సురేష్ బాబు, ఎస్ఐలు పాదర్తి కోటేశ్వరరావు, గీతాంజలి, రాంబాబు, శివాలయం అసిస్టెంట్ కమిషనర్ నల్లకాల్వ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



అంకిరెడ్డిపాలెంలో వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ శ్యామల వెంకటరమణాదేవి తదితరులు

ప్రత్తిపాడులో..

త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామగ్రామాన మువ్వన్నెల పతాకం నింగికెగిరింది. ప్రత్తిపాడు రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సంజీవకుమారి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీరమ్య, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో వి. సుజాతదేవి, ప్రత్తిపాడు పంచాయతీ కార్యాలయంలో సెక్రటరీ వెంకటేశ్వర్లు, కొత్తమల్లాయపాలెం, పాతమల్లాయపాలెం గ్రామాల్లో కార్యదర్శి నాగిరెడ్డిలు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ దాసరి అన్నమ్మ, బాపతు వెంకటేశ్వరరెడ్డి, కుందూరి లక్ష్మారెడ్డి, కాసు పద్మావతి, గంగిరెడ్డి పరమారెడ్డి పాల్గొన్నారు.

- తుమ్మలపాలెం మిట్టపల్లి ఇంజినీరింగ్ కళాశాలలో కళాశాల వైస్ ప్రెసిడెంట్ ఎం. కిశోర్ కుమార్, గుంటూరు ఇంజినీరింగ్ కళాశాల, వట్టిచెరుకూరు మండలం వింజనంపాడులోని కిట్స్ కళాశాలల్లో కళాశాల చైర్మన్ కోయి సుబ్బారావు, ప్రత్తిపాడు శ్రీనివాస హైస్కూలులో డైరెక్టర్ బాపతు శ్రీనివాసరెడ్డి జెండాను ఆవిష్కరించారు.
- రిపబ్లిక్ డేను పురస్కరించుకుని ప్రత్తిపాడు శ్రీనివాస హైస్కూల్, సరోజిని పాఠశాలల విద్యార్థులు చేసిన కవాతు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో చిన్నారులు అలరించారు. భారీ మువ్వన్నెల త్రివర్ణ పతాకంతో చిన్నారులు గుంటూరు–పర్చూరు పాత మద్రాసు రోడ్డుపై ప్రదర్శన చేశారు. శ్రీనివాస స్కూల్ విద్యార్థులు చేసిన విన్యాసాలు స్థానికులను సంభ్రమాశ్చర్యాలకు గురిచేశాయి.

ఇంజినీరింగ్ కళాశాలల్లో ఘనంగా వేడుకలు

గుంటూరు రూరల్: ఆర్‌వీఆర్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా గుంటూరు రైల్వే డివిజన్ మేనేజర్ ఎం. రామకృష్ణ పాల్గొని జెండా ఆవిష్కరణ చేసి విద్యార్థులకు భవిష్యత్ దిశానిర్దేశం చేశారు.కార్యక్రమంలో కళాశాల అధ్యక్షుడు ఆర్. శ్రీనివాస్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఆర్. గోపాలకృష్ణ, ట్రెజరర్ కె. కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ కె. శ్రీనివాస్, డైరెక్టర్ కె. రవీంద్ర, ఏవో డైరెక్టర్ ఎస్.వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ఎన్జీరంగా వర్సిటీలో జెండా వందనం చేస్తున్న వీసీ విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు



ప్రత్తిపాడులో భారీ జెండాతో సరోజని పాఠశాల విద్యార్థుల ప్రదర్శన



పెదనందిపాడు పోలీసు స్టేషన్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న ఎస్ఐ అబ్దుల్ రెహమాన్

- కేర్ డెంటల్ కళాశాలలో నిర్వహించిన వేడుకల్లో చైర్మన్ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ సయ్యద్ రసూల్, కళాశాల డైరెక్టర్ డాక్టర్ మొహిద్దీన్, ప్రిన్సిపల్ డాక్టర్ జాకీర్‌హుస్సేన్ పాల్గొన్నారు.
- చలపతి ఫార్మసీ కళాశాలలో నిర్వహించిన వేడుకల్లో ప్రిన్సిపాల్ డాక్టర్ నాదెండ్ల రామారావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.
- చలపతి ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన వేడుకల్లో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. కిరణ్‌కుమార్, చలపతి విద్యాసంస్థల చైర్మన్ వై.వి. ఆంజనేయులు పాల్గొన్నారు.
- వట్టిచెరుకూరు మండలం పుల్లడిగుంటలోని రైతు నేస్తం ఫౌండేషన్‌లో వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఫౌండేషన్ చైర్మన్ యడ్లవల్లి వెంకటేశ్వరరావు, సాయిల్ సైంటిస్ట్ ఎస్. సుబ్బారావు, ప్రకృతి రైతు శివనాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

సందడిగా వివా వార్షికోత్సవం

పెదకాకాని: నంబూరు వాసిరెడ్డి వెంకటాద్రి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో గురువారం వివా ది స్కూల్ ఏడో వార్షికోత్సవంతో పాటు గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న భారత రక్షణ దళం మాజీ కల్నల్ వేసంగి పున్నారావు మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు గౌరవం ఇచ్చే విద్యార్థులు మెరుగ్గా రాణించగలరని తెలిపారు. దేశ అభివృద్ధిలో విద్యార్థులు భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. వివా చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ చదువులో గొప్పగా రాణించాలంటే విద్యార్థులు సంతోషంగా ఉండాలని సూచించారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక, శాస్త్రీయ, ఆధునిక నృత్యాలు గీతాలు ఆకట్టుకున్నాయి. మానవత్వం కావాలి నాటిక విశేషంగా ఆకట్టుకుంది. విద్యార్థుల్లో సృజనాత్మకత నైపుణ్యాలను ప్రదర్శిస్తూ రూపొందించిన సైన్స్ ఎగ్జిబిషన్, చిత్రకళలు వారిలోని ప్రతిభను తెలియజేశారు. కార్యక్రమంలో వీవీఐటీ ప్రిన్సిపాల్ డాక్టర్ వై. మల్లికార్జున రెడ్డి, వివా డైరెక్టర్ లెఫ్టినెంట్ కమాండర్ కె.ఎస్. రావు, ప్రిన్సిపాల్ చదలవాడ సరళ, ఐబీ ప్రోగ్రాం సంధానకర్త కె. మాధవి, సీబీఎస్ఈ సంధానకర్త జ్యోతి మెటిల్లా, అధ్యాపకులు పాల్గొన్నారు.



జెండా వందనం చేస్తున్న రిటైర్డ్ హైకోర్ట్ జడ్జి విజయ్‌కుమార్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు



మండల పరిషత్ కార్యాలయంలో వేడుకలు



కాకుమాను స్టేషన్‌లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేస్తున్న ఎస్ఐ రవీంద్రబాబు



కిట్స్ కళాశాలలో గణతంత్ర దినోత్స వేడుకల్లో పాల్గొన్న చైర్మన్ సుబ్బారావు



ప్రత్తిపాడు మెయిన్ రోడ్‌లో శ్రీనివాస స్కూల్ విద్యార్థుల జాతీయ జెండాతో విన్యాసాలు



కేర్ డెంటల్ కళాశాలలో జెండా ఆవిష్కరణ చేస్తున్న చైర్మన్ డాక్టర్ సయ్యద్ రసూల్ తదితరులు



చేబ్రోలు ఇంజినీరింగ్ కళాశాలలో రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు



పొన్నూరులోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వేడుకలు



కాకుమాను తహసీల్దార్ కార్యాలయంలో వేడుకలు



చిన్నపలకలూరులో జెండా ఆవిష్కరణలో జెడ్పీటీసీ తుమ్మల సుబ్బారావు తదితరులు



లాంఫాంలో జెండా వందనం చేస్తున్న డాక్టర్ సుబ్బారావు తదితరులు



పెదకాకాని పోలీసుస్టేషన్‌లో మాట్లాడుతున్న సీఐ బండారు సురేష్‌బాబు

వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

గుంటూరు రూరల్: గోరంట్లలోని శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ 19వ వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆలయ కమిటీ చైర్మన్ మాజీ సర్పంచ్ యర్రంశెట్టి వేణుగోపాల్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు హోమాలు, అభిషేకాలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసీ ధర్మచరణ్, త్రిపుల్ ఎక్స్ సోప్స్ సంస్థ అధినేత మాణ్యివేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదానంలో 20 వేల మందికి పైగా భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడు, ఆలయ కమిటీ సభ్యులు సుబ్బారావు, వెంకటేశ్వర్లు, వాసు, శేఖర్‌రెడ్డి, పాలపాటి సాయి, బేతంశెట్టి అన్న, ఏసులు, తాళ్ల శ్రీనివాసరావు, కన్నా లక్ష్మీనారాయణ, యర్రంశెట్టి సూరి, సత్యం, భాను, మార్కెట్ శ్రీను, తోట రంగారావు, గాజుల సాయిరాం పాల్గొన్నారు.



అన్నదానాన్ని ప్రారంభిస్తున్న వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసీ ధర్మచరణ్

మండల్ విగ్రహావిష్కరణ

నెహ్రూనగర్: మండల్ కమిషన్ నివేదికలోని పూర్తి సిఫార్సుల్ని అమలు చేయాలని మండల్ స్టడీ సర్కిల్ వ్యవస్థాపకుడు తోట కోటేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. 74వ రిపబ్లిక్ డేను పురస్కరించుకొని శ్రీనగర్‌లో గురువారం బీపీ మండల్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సీనియర్ న్యాయవాది వై. కోటేశ్వరరావు (వై.కె) మాట్లాడుతూ మండల్ సిఫార్సుల సాధన కోసం కార్యాచరణతో బీసీలంతా ఐక్యంగా పోరాడేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీ నాయకులు రమణయ్య, మురళీకృష్ణ, భగత్‌సింగ్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న బీసీ నాయకులు

బ్యాంకు మేనేజర్‌ను బెదిరిస్తున్న వ్యక్తిపై కేసు

యనమదల (ప్రత్తిపాడు): బ్యాంకు మేనేజర్‌ను చంపుతానని ఫోన్లు చేసి బెదిరిస్తున్న ఓ వ్యక్తిపై ప్రత్తిపాడు పోలిస్ స్టేషనులో కేసు నమోదయ్యింది. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి.. ప్రత్తిపాడు మండలం యనమదల గ్రామంలోని చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకులో యడ్లవల్లి వెంకట శ్రవణ్ మేనేజర్‌గా పని చేస్తున్నారు. ఇదే బ్యాంకులో గుంటూరుకు చెందిన కటారి హేమంత్ కూడా 2021 నుంచి అసిస్టెంట్ బ్రాంచి మేనేజర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. అయితే, గత ఏడాది అక్టోబరులో యనమదల నుంచి అడిగొప్పుల బ్రాంచికి హేమంత్ బదిలీ అయ్యాడు. అక్కడ రిపోర్టు చేసుకుని సెలవులో ఉన్నాడు. ఈ నేపథ్యంలో జనవరి 21వ తేదీన హేమంత్ తండ్రి రాజ్‌కుమార్ యనమదల బ్రాంచిలోకి అక్రమంగా వచ్చాడు. తన కుమారుడి బదిలీకి బ్రాంచ్ మేనేజర్‌తో పాటు ఇతర అధికారులే కారణం అని గొడవ పెట్టుకుని ఆయన విధులకు ఆటంకం కలిగించాడు. కుమారుడిని తిరిగి యనమదల బ్రాంచికి గానీ గుంటూరు నగరానికి దగ్గరలో ఉన్న బ్రాంచికి గానీ బదిలీ చెయ్యకపోతే బ్యాంక్ మూసివేస్తానని, ముందు ధర్నా చేస్తానని బెదిరించాడు. అంతే కాకుండా మేనేజర్ వ్యక్తిగత మొబైల్ నంబర్‌కు అర్ధరాత్రి వేళల్లో ఫోన్లు చేసి చంపుతానని బెదిరిస్తున్నట్లు మేనేజర్ వెంకట శ్రవణ్ ప్రత్తిపాడు పోలీస్ స్టేషనులో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు హెడ్ కానిస్టేబుల్ బ్రహ్మానాయుడు గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ నిర్ణయంపై హర్షం

నెహ్రూనగర్: ప్రైవేటు లే అవుట్స్‌లో ఐదు శాతం ప్రభుత్వానికి కేటాయించాలంటూ ఇచ్చిన జీఓ నం.145ను ప్రభుత్వం రద్దు చేయడం హర్షణీయమని క్రెడాయ్ గుంటూరు అధ్యక్ష, కార్యదర్శులు మామిడి రాము, తియ్యగూర వినోద్‌రెడ్డి గురువారం సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికే ఎన్నో సమస్యలతో అతలాకుతలం అవుతున్న రియల్ ఎస్టేట్ రంగానికి ఈ చర్య ఎంతో ఊతం ఇస్తుందని తెలిపారు. నిర్మాణ రంగానికి చేయూతనిచ్చే విధంగా గొప్ప నిర్ణయం తీసుకున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్‌కు, మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వై. శ్రీలక్ష్మికి ధన్యవాదాలు తెలియజేశారు.